జర్నలిస్టుకు ఆర్థిక సహాయం

డిచ్‌పల్లి మార్చి 29 : డిచ్‌పల్లికి చెందిన జర్నలిస్ట్ వెంకట్ రామకోటికి రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. టీయూడబ్ల్యూజే, ఐజేయూ సభ్యుడు వెంకట్ రామకోటికి ఆరోగ్యం బాగాలేకపోవడంతో కాలు తీసేశారని యూనియన్ ప్రతినిధులు బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిసి వివరించగా శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. బాజిరెడ్డికి యూనియన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

రేపు గాయత్రి మహాయాగం

సుభాష్‌నగర్, మార్చి 29 : మహర్షి దయానంద సరస్వతి ద్విశతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 31న యజ్ఞ కుండియ గాయత్రి మహాయాగంతో పాటు గ్రంథ ఆవిష్కరణ నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు కరిపె సూర్యప్రకాశ్ ఆర్య, కార్యదర్శి చౌటి నారాయణ ఆర్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కస్బాగల్లీలోని ఆర్యసమాజం ప్రాంగణంలో కార్యక్రమం ఉంటుందని తెలిపారు. యజ్ఞంలో పాల్గొనేవారు 9441250111 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

నడిపల్లిలో ఉచిత వైద్య శిబిరం

డిచ్‌పల్లి, మార్చి 29 : మండలంలోని నడిపల్లిలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఇంటితోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారి శంకర్ సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్యకార్యకర్త సుజాత, విజయ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖాన నుంచి రోగి అదృశ్యం

పోశన్న

వినాయక్‌నగర్, మార్చి 29 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన నుంచి పేషెంట్ అదృశ్యమైనట్లు వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు తెలిపారు. ఆర్మూర్ మండలం మిర్దాపల్లి గ్రామానికి చెందిన దేవుసరి పోశన్న అనే వృద్ధుడు అనారోగ్యం కారణంగా ఈ నెల 28న ప్రభుత్వ దవాఖానలో చేరాడు. ఉదయం 11.15 గంటలకు స్కానింగ్ కోసం కిందికి దిగి తప్పిపోయాడని, ఆచూకీ లభించకపోవడంతో అతడి భార్య రాజవ్వ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, ఫొటో ఆధారంగా ఆచూకీ తెలిసిన వారు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్‌హెచ్‌వో కోరారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

జక్రాన్‌పల్లి, మార్చి 29 : మండలంలోని పడకల్‌లో ఉన్న లైబ్రరీకి గ్రామానికి చెందిన ఆర్థోపెడిక్ వైద్యుడు శంభు రూ. 10 వేల విలువ చేసే పోటీ పరీక్షల పుస్తకాలను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో అంకం నరేశ్, ఎల్మ శ్రీనివాస్, యువకులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సుద్దపల్లి విద్యార్థినులు

డిచ్‌పల్లి, మార్చి 29 : మండలంలోని సుద్దపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన విద్యార్థినులు లిఖిత, గంగోత్రి, నిశిత జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ గోదావరి తెలిపారు. ఆదిలాబాద్‌లోని నేరడికొండలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 29 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో నిర్వహించే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. క్రీడాకారులను సీనియర్, జూనియర్ వైస్‌ప్రిన్సిపాళ్లు దీప్తివాణి, వనిత, పీడీ నల్లూరి లత, సాఫ్ట్‌బాల్ అకాడమీ కోచ్ వేముల మౌనిక అభినందించారు.

విండో మహాజన సభలు

ఖిల్లా డిచ్‌పల్లిలోని మహాజన సభలో మాట్లాడుతున్న విండో చైర్మన్ రాంచందర్‌గౌడ్

రుద్రూర్/ కోటగిరి/ డిచ్‌పల్లి, మార్చి 29 : రుద్రూర్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో 88వ మహాజన సభను శుక్రవారం నిర్వహించారు. రైతులు, ఖాతాదారులు కొనుగోలు కేంద్రం ప్రారంభం గురించి, గతంలో రుణమాఫీ పొందిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని, ఇంకా తమకు ఆదేశాలు రాలేవని విండో కార్యదర్శి తెలిపారు. సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తమకు లెక్కలు చూపాలని ఖాతాదారులు కోరారు. సహకార సంఘానికి సంబంధించిన గోడౌన్‌ను నిర్మించడంపై ఖాతాదారులు సంతోషం వ్యక్తం చేశారు. సమావేశంలో విండో చైర్మన్ సంజీవ్‌రెడ్డి, జడ్పీటీసీ నారోజి గంగారాం, కార్యదర్శి లక్ష్మణ్, డైరెక్టర్ గజేందర్, ఎంపీపీ అక్కపల్లి సుజాతానాగేందర్, అశోక్, గోపి పాల్గొన్నారు.

పొతంగల్ వ్యవసాయ సహకార సంఘంలో విండో చైర్మన్ శాంతేశ్వర్‌పటేల్ అధ్యక్షతన శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. పాలకవర్గాన్ని రద్దు చేయాలని, విండో సీఈవోను తొలగించాలని మహాజన సభలో సభ్యులు తీర్మానం చేశారు.

డిచ్‌పల్లి మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లిలో విండో మహాజన సభను అధ్యక్షుడు రాంచందర్‌గౌడ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఆరు నెలలకు సంబంధించిన జమాఖర్చులను సభలో చదివి వినిపించారు. సంఘం పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని త్వరగా ప్రారంభించాలని రైతులు కోరారు. సమావేశంలో వైస్‌చైర్మన్ కుమ్మరి చిన్నగంగారాం, సీఈవో కిషన్, విండో డైరెక్టర్లు పాల్గొన్నారు.

రూ.రెండు లక్షల రుణం మాఫీ చేయాలి

బోధన్ రూరల్/నవీపేట, మార్చి 29: ఎన్నికలకు ముందు ప్రకటించిన రూ.2 లక్షల రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని సహకార సంఘం సభ్యులు తీర్మానించారు. సాలూరా మండలంలోని హున్సా సింగిల్‌విండో కార్యాలయ ఆవరణలో అధ్యక్షుడు మంధర్నా రవి అధ్యక్షతన శుక్రవారం మహాజన సభ నిర్వహించారు. సంఘ సభ్యులు పలు అంశాలపై ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. సీఈవో ముద్ద హన్మంత్‌రావు సహకార సంఘం ఆదాయ వ్యయాలను చదివి వినిపించారు. కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షుడు కులకర్ణి వినోద్, డైరెక్టర్లు ఖాజాపూర్ అశోక్, బి.రమేశ్, దేశీపేట్ రాములు, ముద్ద సంగారాం, సిద్ధార్థ్ పాల్గొన్నారు.

రూ.500 బోనస్ ఇవ్వాలి

నవీపేట మండలం నాగేపూర్ విండో మహాజన సభను సంఘం అధ్యక్షుడు శైలేశ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. పలు అంశాలపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. క్వింటాలు ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని కోరారు. విండో సీఈవో రమేశ్ వార్షిక నివేదికను చదివి వినిపించారు. కార్యక్రమంలో విండో డైరెక్టర్లు సాయిలు, శ్రీనివాస్, సిబ్బంది శేఖర్ పాల్గొన్నారు.

నాగేపూర్ సహకార మహాజన సభలో మాట్లాడుతున్న అధ్యక్షుడు శైలేశ్ కుమార్

నేటి నుంచి ఇందూరు తిరుమలలో బ్రహ్మోత్సవాలు

మోపాల్ (ఖలీల్‌వాడి), మార్చి 29 : మోపాల్ మండలంలోని నర్సింగ్‌పల్లిలో ఉన్న ఇందూరు తిరుమల ఆలయ బ్రహ్మోత్సవాలు నేటి (శనివారం) నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30న అంకురార్పన, 31న శేషవాహనం, ఏప్రిల్ 1న సూర్య, చంద్ర, గజ వాహన సేవలు, 2న శ్రీవారి కల్యాణం, గరుడ వాహన సేవలు, రథోత్సవం, 3న అశ్వ వాహన సేవ, దీపోత్సవం, 4న చక్రస్నానం, పుష్పయోగం, 5న ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పేర్కొన్నారు.

యూనివర్సిటీలో సమస్యలను పరిష్కరించాలి

వీసీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

డిచ్‌పల్లి, మార్చి 29 : టీయూలోని సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. టీయూలో వీసీ యాదగిరి దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. ఏబీవీపీ –యూనివర్సిటీ కార్యదర్శి అమృత్ మాట్లాడుతూ పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలని అన్నారు. రాష్ట్రకార్యవర్గ సభ్యులు నాగరాజు, సింహాద్రి, సమీర్, అజయ్, సంతోష్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించండి


బాజిరెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సారంగాపూర్, మార్చి 29 : అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలను వివరించి చైతన్యపర్చాలని రూరల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పిలుపునిచ్చారు. నవీపేట్ మండలంతోపాటు రూరల్, డిచ్‌పల్లి మండలాల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు నిజామాబాద్‌లోని ఆయన నివాసంలో బాజిరెడ్డిని శుక్రవారం కలిశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఐదేండ్ల పాటు ఎంపీగా ఉన్న అర్వింద్ జిల్లాకు చేసేందేమీ లేదని.. వారికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. బాజిరెడ్డిని కలిసిన వారిలో నవీపేట్ మాజీ ఎంపీపీ సూరిబాబు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెడ్డు పోశెట్టి, శ్యామ్, అఫ్సర్, దేవరాజ్, నాయకులు బొల్లెంక గోపాల్‌రెడ్డి, మధుకర్ రావు, అన్నం సాయిలు, ప్రేమ్‌దాస్‌నాయక్ తదితరులు ఉన్నారు.

మహిళ మెడలో నుంచి గొలుసు చోరీ

వినాయక్‌నగర్, మార్చి 29 : జిల్లాకేంద్రంలోని శ్రీనగర్ కాలనీ పరిధిలో ఉన్న యెండల టవర్స్ వద్ద ఆటోలో కూర్చున్న మహిళ మెడలో నుంచి బైక్‌పై ఉన్న ఇద్దరు దుండగులు బంగారు చైన్‌ను లాక్కెళ్లారు. మోపాల్ మండలం కులాస్‌పూర్ గ్రామానికి చెందిన లక్ష్మి పనినిమిత్తం సెవెన్ సీటర్ ఆటోలో శుక్రవారం జిల్లాకేంద్రానికి వచ్చింది. నగరంలోని శ్రీనగర్ కాలనీ చౌరస్తా వద్ద ఆటోలో ఉన్న మరో ప్రయాణికురాలిని దింపేందుకు ఆటో నిలుపగా.. అక్కడే బైక్‌పై ఉన్న ఇద్దరు దుండగులు ఆటో రిక్షాలో వెనకాల కూర్చొని ఉన్న లక్ష్మి మెడలో నుంచి రెండు తులాల బంగారు గొలుసును తెంచుకొని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఫోర్త్ టౌన్ ఎస్సై సంజీవ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల్లో దుండగుల దృశ్యాలు రికార్డయినట్లు నగర సీఐ నరహరి వెల్లడించారు.

'చందనాగ్ని' కవితా సంపుటి ఆవిష్కరణ

పుస్తకావిష్కరణలో పాల్గొన్న కవులు

సుభాష్‌నగర్, మార్చి 29 : కవి, వ్యాఖ్యాత వీపీ చందన్‌రావు రచించిన చందనాగ్ని కవిత సంపుటి ఆవిష్కరణ కార్యక్రమాన్ని నగరంలోని హరిచరణ్ మార్వాడీ కళాశాలలో హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సంపాదకుడు బైస దేవదాస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చందన్‌రావు కవిత్వం సమాజానికి దారి చూపుతుందని, ఆయన శైలి సహజత్వంతో పాటు చమత్కారంతో పాఠకులను ఆకట్టుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం, హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్, విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి సరోజినిదేవి, పంచారెడ్డి లక్ష్మణ్, కందాళై రాఘవాచారి, తెరసం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, తిరుమల శ్రీనివాస్, గంట్యాల ప్రసాద్, కాసర్ల నరేశ్‌రావు, మద్దుకూరి సాయిబాబు, గణపతి అశోకశర్మ, తల్లవర్యుల మహేశ్ బాబు, ఆయాచితం నాగరాజు, బైస వీణ, మేక రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకు ఇలా.. నీరు తాగేదెలా ?

పొతంగల్‌లో అపరిశుభ్రంగా ఉన్న వాటర్‌ట్యాంకు

కోటగిరి, మార్చి 29 : పొతంగల్ మండలకేంద్రంలోని వారసంతలో ప్రధాన రోడ్డుకు పక్కన తాగునీటి ట్యాంకు నాచుతో నిండిపోయింది. సంతకు వందలాది మంది వస్తారు. పక్కనే మురికి కాలువతోపాటు ట్యాంకు అపరిశుభ్రంగా ఉండడంతో ప్రజలు నీరు తాగేందుకు వెనుకడుగు వేస్తున్నారు. దుర్గంధం వెదజల్లుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. సంబంధిత శాఖ అధికారులు ట్యాంకుతో పాటు పరిసరాలను శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

సంక్షిప్తంగా..

■ **గ్రంథాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలు ఉంచాలి -** డిచ్‌పల్లి, మార్చి 29 : టీయూలోని గ్రంథాయలంలో పోటీ పరీక్షల పుస్తకాలు ఉంచాలని గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనూనాయక్ అన్నారు. శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. టీయూలో 24 గంటల పాటు వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు.

■ **టీయూలో క్రీడాపోటీలు ప్రారంభం -** డిచ్‌పల్లి, మార్చి 29 : ఎన్ఎస్ యూఐ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీయూలో ఏర్పాటు చేసిన క్రీడాపోటీలను ఆర్మూర్ ఎంపీపీ పస్క నర్సయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించి ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ యూఐ యూనివర్సిటీ అధ్యక్షుడు కొమిరె శ్రీశైలం, ప్రధాన కార్యదర్శులు రాజేందర్, సాగర్‌నాయక్, ఉపాధ్యక్షులు మహేశ్, అనిల్, నవీన్, విజయ్ కుమార్, అశ్విన్, నిరంజన్ పాల్గొన్నారు.

■ **నర్సరీల పరిశీలన -** ఇందల్వాయి, మార్చి 29 : మండలంలోని చంద్రాయన్‌పల్లి, దేవీతండా, రంజిత్‌నాయక్ తండా గ్రామాల్లోని వన నర్సరీలను ఎంపీడీవో అనంతరావు శుక్రవారం పరిశీలించారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

● **బేటీ బచావో-బేటీ పడావోపై అవగాహన -** మాక్లూర్, మార్చి 29: కల్లెడి గ్రామంలో గురువారం రాత్రి బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై చిత్ర ప్రదర్శన ద్వారా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, మహిళలపై హింస, వివాహ నమోదు ప్రక్రియ, లింగ వివక్ష, టోల్‌ఫ్రీ నంబర్లపై వివరించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త స్వప్న, సూపర్‌వైజర్ సునీత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

● **అవిశ్వాసంపై నేడు బల పరీక్ష–** మాక్లూర్, మార్చి 29: ఎంపీపీ మాస్త ప్రభాకర్‌పై అవిశ్వాస తీర్మానం కాంగ్రెస్ ఎంపీటీసీ ఒడ్డెన్న నేతృత్వంలో ప్రవేశపెట్టినట్లు ఎంపీడీవో జయక్రాంతి తెలిపారు. వైస్ ఎంపీపీపై కూడా అవిశ్వాస తీర్మానం ఉందని, శనివారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డీవో సమక్షంలో అవిశ్వాస తీర్మానంపై బల పరీక్ష ఓటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

● **నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం-** నవీపేట, మార్చి29: మండలంలోని రాంపూర్, నవీపేట, యంచ, కమలపూర్, కోస్లీ, యంచ పరిధిలోని గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏడీఈ సుహాసిని, ఏఈ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బాజిరెడ్డికి బీఆర్ఎస్ నాయకుల స్వాగతం


బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు స్వాగతం పలుకుతున్న నాయకులు

మాక్లూర్, మార్చి29: ఎన్నికల ప్రచారానికి నందిపేట్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు శుక్రవారం మాక్లూర్‌లో బీఆర్ఎస్ నాయకులు స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని శ్రీపాండురంగ విఠలేశ్వరస్వామి ఆలయంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన పూజలు చేశారు. మైనార్టీ నాయకులు ఆయనను సన్మానించారు. ఎంపీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించేందుకు కలిసికట్టుగా పనిచేస్తామని నాయకులు అన్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు హైమద్, సీనియర్ నాయకులు నర్సాగౌడ్, కరీం, అబ్బులు,రాజు, తాజ్, సాయిలు, దత్తు, గంగారాం, రామారావు తదితరులు ఉన్నారు.

నేడు వేల్పూర్, బాల్కొండలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ప్రచారం

వేల్పూర్, మార్చి 29: మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌తోకలిసి వేల్పూర్ మండలం, ఉమ్మడి బాల్కొండ మండలాల కార్యకర్తలతో శనివారం వేర్వేరుగా నిర్వహించనున్న కార్యకర్తల సన్నాహాక సమావేశంలో పాల్గొంటారు. ఉదయం 9 గంటలకు వేల్పూర్ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఉదయం 10 గంటలకు వేల్పూర్‌లో పాదయాత్రలో పాల్గొననున్నారు. ఉదయం 10:30 గంటలకు వేల్పూర్ మండలంలోని లక్కోరా (ఏఎన్‌జీ) ఫంక్షన్ హాల్‌లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2:30 గంటలకు బాల్కొండ మండల కేంద్రంలో వీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. బాల్కొండలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్రలో పాల్గొంటారు. అనంతరం ముస్లింలతోకలిసి ఇఫ్తార్‌లో పాల్గొంటారు.

'సమావేశాన్ని విజయవంతం చేయాలి'

బాల్కొండ, మార్చి 29: మండల కేంద్రంలోని వి.కన్వెన్షన్ హాల్‌లో బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కార్యకర్తలు, నాయకులు విజయవంతం చేయాలని కోరారు.

ఆర్మూర్ ఆర్టీసీ బస్టాండ్ గుంతలమయం

గుంతల మయమైన ఆర్మూర్ ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు

ఆర్మూర్‌టౌన్,మార్చి29: పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో బస్సులు బయటికి వెళ్లే దారిలో గుంతలు ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్ ఆవరణలో మురుగు నీరు పారడంతో దుర్వాసన వ్యాపిస్తోంది. సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి మరమ్మతు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

బాల్కొండ, మార్చి 29: బోదేపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ నోముల రవి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నోముల మోహన్, ఉపాధ్యక్షుడు నార్ల రాజు, పార్టీ నాయకుడు కోట మురళి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ప్రథమ బహుమతి రూ.20,001 ట్రోఫీ, ద్వితీయ బహుమతి రూ.10,001, ట్రోఫీ అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న జట్లు టోర్నీలో పాల్గొనేందుకు అవకాశం ఉందని అన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనే వారు శ్రీను ఫోన్ నంబర్ 9951319128, రజినీకాంత్ 8500830354ను సంప్రదించాలని పేర్కొన్నారు. ఎంట్రీ ఫీజు రూ.1500 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

గోవును రక్షించిన చక్రేశ్వర గోశాల రక్షణ కమిటీ

కాల్వలో నుంచి గోవును బయటికి తీస్తున్న రక్షణ టీం సభ్యులు, అగ్నిమాపక సిబ్బంది

శక్కర్‌నగర్, మార్చి 29: బోధన్ పట్టణంలోని మారుతీ మందిరం నుంచి దిగువకు మజీద్‌కు వెళ్లే రోడ్డు పక్కన ఉన్న నీటి కాల్వలో గోవు పడింది. గుర్తించిన మారుతీ మందిరం అర్చకుడు ప్రవీణ్ మహరాజ్ చక్రేశ్వర గోశాల రక్షణ కమిటీ సభ్యులకు సమాచారం అందించారు. వారు వచ్చి అగ్నిమాపకశాఖ, మున్సిపల్ శాఖకు సమాచారం అందించారు. వారి సహకారంతో సభ్యులు గోవును బయటికి తీశారు. అనంతరం పశువైద్యులు బాలాజీ, గోపాలమిత్ర ఆరీఫ్ గోవుకు ప్రాథమిక చికిత్స నిర్వహించారు.

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

మోర్తాడ్, మార్చి29: ఓటుహక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ఇంటింటికీ తిరుగుతూ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు శుక్రవారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వేసవికాల శిక్షణ శిబిరంలో భాగంగా వలంటీర్లు ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి భూపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఆర్మూర్ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్‌డీసీసీబీ చైర్మన్ రమేశ్‌రెడ్డి హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. - ఆర్మూర్‌టౌన్/-ఖలీల్‌వాడి, మార్చి29

'మృతుల కుటుంబాలను ఆదుకోవాలి '

శక్కర్‌నగర్/ఖలీల్‌వాడి, మార్చి 29: విధులు నిర్వహిస్తూ ఆశ వర్కర్లు మృతి చెందారని, బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ సీఐటీయూ జిల్లా నాయకులు బోధన్ డిప్యూటీ డీఎంహెచ్‌వో విద్యకు శుక్రవారం జిల్లా కేంద్రంలో వినతిపత్రం అందజేశారు. ఈనెల 28న ఎడపల్లి మండల కేంద్రంలోని పీహెచ్‌సీ పరిధిలోని 'బీ' సెంటర్‌లో విధులు ముగించుకుని కాలినడకన ఇంటికి వస్తున్న ఆశ వర్కర్ అలికె అబ్బవ్వ రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు గుర్తుచేశారు. మృతురాలి అంత్యక్రియలకు రూ.20వేలు, మృతురాలి కుటుంబంలో ఒకరికి ఆశ వర్కర్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 28న మోపాల్ మండలంలో పదో తరగతి పరీక్షా కేంద్రంలో విధులు ముగించుకుని ఇంటికి వచ్చి అనారోగ్యంతో ఆశవర్కర్ మృతి చెందినట్లు తెలిపారు. ఈ కుటుంబానికి కూడా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల సంఘం జిల్లా నాయకురాలు గైని రాజమణి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జమ్మిశెట్టి శంకర్‌గౌడ్, నాయకులు ఏశాల గంగాధర్, జంగం గంగాధర్, కటారి రాములు, వివిధ మండలాల ఆశవర్కర్ల నాయకులు పాల్గొన్నారు.

డిప్యూటీ డీఎంహెచ్‌వోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఘనంగా గుడ్ ఫ్రైడే

• చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

నందిపేట్‌లోని జూడా చర్చిలో పాస్టర్ ఆశీర్వాదం తీసుకుంటున్న బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, వీజీగౌడ్

సుభాష్‌నగర్/ డిచ్‌పల్లి/ ధర్పల్లి/ సిరికొండ/ సారంగపూర్/శక్కర్‌నగర్/ రెంజల్/ ఆర్మూర్ టౌన్, మార్చి 29: జిల్లా వ్యాప్తంగా గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు గుడ్ ఫ్రైడే ప్రాధాన్యతను వివరించారు.

నందిపేట్‌లోని జూడా చర్చిలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, ఎంపీ సురేశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, మాజ